క్లుప్తంగా

నామినేషన్‌కు తరలిరండి



గంగన్నగూడెంలో నిర్వహిస్తున్న పార్టీ సమావేశం

కొయ్యలగూడెం: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేద్దామని పార్టీ పోలవరం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి జెట్టి గురునాధరావు పేర్కొన్నారు. గురువారం యర్రంపేట పంచాయతీ పరిధిలోని గంగన్నగూడెంలో నిర్వహించిన వైఎస్సార్ సీపీ సదస్సుకి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమన్వయ కమిటీ సభ్యులతో ఎన్నికల ప్రణాళికలపై గ్రామస్తులతో కలిసి చర్చించి వారికి దిశానిర్దేశం చేశారు. ఎంపీగా కారుమూరు సునీల్, ఎమ్మెల్యేగా తెల్లం రాజ్యలక్ష్మి విజయానికి కృషి చేయాలని కోరారు. అలాగే కుంతలగూడెంలో పార్టీ సమావేశం నిర్వహించి తెల్లం రాజ్యలక్ష్మి నామినేషన్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరుకావాల్సిందిగా పిలుపునిచ్చారు.

వడదెబ్బకు ఉద్యోగి మృతి



వెలుగు ఉద్యోగి తానంకి నారాయణరావు

కామవరపుకోట: వడదెబ్బకు గురై అస్వస్థతతో కామవరపుకోట వెలుగు కార్యాలయంలో ఉద్యోగి తానంకి నారాయణరావు బుధవారం రాత్రి మృతి చెందాడు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం టి.నరసాపురం మండలం తిరుమలదేవిపేట గ్రామానికి చెందిన తానంకి నారాయణరావు కామవరపుకోట వెలుగు కార్యాలయంలో సీసీగా పనిచేస్తున్నారు. బుధవారం ద్విచక్ర వాహనంపై తిరుమలదేవిపేట నుంచి ఖమ్మం జిల్లా భద్రాచలం వెళ్లి అక్కడ పని ముగించుకుని మధ్యాహ్నం తిరిగి వస్తుండగా జీలుగుమిల్లి మండలం లక్ష్మీపురం వచ్చేసరికి అస్వస్థతకు గురయ్యారు. స్థానికులు ఆయన్ను 108 వాహనంలో జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆయన మృతి పట్ల కామవరపుకోట ఏపీఎం జ్యోతి, వెలుగు సిబ్బంది సంతాపం తెలియజేశారు.

మే11న జాతీయ లోక్‌అదాలత్

జంగారెడ్డిగూడెం: మే 11వ తేదీన జంగారెడ్డిగూడెం కోర్టు నందు జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించనున్నట్లు జంగారెడ్డిగూడెం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి సీహెచ్ కిషోర్‌కుమార్ తెలిపారు. లోక్‌అదాలత్‌లో రాజీ పడదగ్గ కేసులు పరిష్కరించుకోవడం ద్వారా సమయం, డబ్బు ఆదా చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపే మనందరి లక్ష్యం

వైఎస్సార్ సీపీ చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు



చింతలపూడి: సమావేశంలో మాట్లాడుతున్న కంభం విజయరాజు



కామవరపుకోట: విజయరాజును సత్కరించిన పాస్టర్లు

చింతలపూడి: వైఎస్సార్ సీపీ గెలుపే మనందరి లక్ష్యం అని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు అంతా కలిసికట్టుగా పనిచేద్దామని వైఎస్సార్ సీపీ చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద గురువారం పార్టీ కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 20వ తేదీన జగనన్న ఆశీస్సులతో వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థిగా తాను నామినేషన్ వేస్తున్నట్లు తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా కష్టపడి పని చేసి వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలన్నారు. ఎన్నికల్లో గెలుపు తరువాత నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్, ఎంపీపీ డా.రాంబాబు నాయక్, మాజీ ఏఎంసీ చైర్మన్ బొడ్డు వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ జ్ఞానారెడ్డి, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గంధం చంటి, పార్టీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం ఇమ్మానియేలు, మండల సచివాలయాల కన్వీనర్ ఎం.రాంబాబు, పట్టణ సచివాలయాల కన్వీనర్ చెంచమరాజు, పార్టీ పట్టణ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, సర్పంచ్‌లు తాండ్ర రామకృష్ణారావు, ఆర్‌వీ రామారావు, కె శివరామకృష్ణ, సొసైటీ చైర్మన్, కె గోవర్ధనరెడ్డి, ఎంపీటీసీ కె రామారావు, కృష్ణారావు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజల ఆదరణ మరువను

కామవరపుకోట: తాను ప్రచారం ప్రారంభించినప్పటి నుంచి చింతలపూడి నియోజకవర్గంలో ప్రజలు చూపిస్తున్న ఆదరణ మరువలేనని, తాను ఎన్నికల్లో గెలిచిన తరువాత చింతలపూడి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు పేర్కొన్నారు. స్థానిక కర్మేల్ గాస్పెల్ మిషన్ ఆవరణలో గురువారం మండల పాస్టర్స్ అసోసియేషన్ యూనియన్ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలుత విజయరాజుకు ఎన్నికల్లో విజయం చేకూర్చాలని కోరుతూ పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మిడతా రమేష్ బాబు, చింతలపూడి ఏఎంసీ మాజీ చైర్మన్ మేడవరపు శ్రీనివాస్, కామవరపు ఉపసర్పంచ్ మేడూరు రంగబాబు, మండల పాస్టర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

తొలి రోజు రెండు నామినేషన్లు దాఖలు

బుట్టాయగూడెం: సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. పోలవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి రెండు నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి ఎం. సూర్యతేజ తెలిపారు. జనసేన పార్టీ నుండి చిర్రి బాలరాజు, గోండ్వానా దండకారణ్య పార్టీ నుంచి మడకం వెంకటేశ్వరరావు నామినేషన్ దాఖలు చేశారన్నారు. కాగా ఈ నెల 25వ తేదీ వరకూ నామినేషన్లు స్వీకరించబడతాయని పీఓ తెలిపారు.

మంత్రి వనిత నామినేషన్‌కు భారీగా తరలివెళ్లాలి



ద్వారకాతిరుమల కాపు కల్యాణ మండప ఆవరణలో సమావేశమైన వైఎస్సార్ సీపీ నాయకులు

ద్వారకాతిరుమల: రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత శుక్రవారం ఉదయం 10.45 గంటలకు గోపాలపురం తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ క్రమంలో ద్వారకాతిరుమల, నల్లజర్ల, దేవరపల్లి, గోపాలపురం మండలాలకు చెందిన వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఉదయం 7.30 గంటలకు దేవరపల్లి మండలం యర్నగూడెంలోని పార్టీ క్యాంపు కార్యాలయానికి చేరుకోనున్నారు. అక్కడి నుంచి 8 గంటల సమయంలో ర్యాలీగా బయల్దేరి గోపాలపురంకు వెళ్లనున్నారు. ఈ కార్యక్రమానికి ద్వారకాతిరుమల నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివెళ్లాలని ఆ పార్టీ నేతలు స్థానిక కాపు కల్యాణ మండప ఆవరణలో గురువారం నిర్వహించిన సమావేశంలో నిర్ణయించారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ అంబటి గాంధి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అచ్యుత ఏసుబాబు, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, పొనమాల ఉమామహేశ్వరరావు, రుద్ర శివాజీ, బొండాడ సాత్యకిరావు, దూలపల్లి ప్రసాద్, ములకాల పెద్ద పానకాలు, రవి యాదవ్, కాంచుం అంజిబాబు, బొంతు శ్రీను, పొంగులేటి రమేష్, నడికట్టి సీతారామాంజనేయులు (చిన్న), పాశం ప్రసాద్ (చిలక) తదితరులున్నారు.

సమష్టిగా విజయాన్ని సాధిద్దాం

రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత



గొల్లగూడెంలో వైఎస్సార్ సీపీ నేత ఘంటా శ్రీను ఇంటి వద్ద మాట్లాడుతున్న మంత్రి వనిత

ద్వారకాతిరుమల: సమన్వయంతో ముందుకెళదాం.. విజయాన్ని సాధిద్దామని రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. మండలంలోని గొల్లగూడెంలో గురువారం రాత్రి వైఎస్సార్ సీపీ సీనియర్ నేత ఘంటా శ్రీను ఇంటికి వెళ్లిన ఆమె పార్టీ పటిష్టతపై చర్చించారు. అలాగే కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని పలు ఇళ్లకు వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అంతకముందు ఆమె ఘంటా శ్రీను ఇంటి వద్ద వైఎస్సార్ సీపీ నేతలతో మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు లభించేలా తాను చూస్తానన్నారు. జగనన్న ఐదేళ్ల పాలనలో చేకూరిన లబ్ధిని ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలదేనని అన్నారు. అలాగే కూటమి అబద్ధపు హామీలు, కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మకుండా చూడాలని సూచించారు. గత టీడీపీ పాలనకు, ప్రస్తుత జగనన్న పాలనకు మధ్య వ్యత్యాసాన్ని వివరించాలన్నారు. కూటమికి అధికారం కట్టబెడితే రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరిలా మారుతుందని, ప్రజలకు ఇది అర్థమయ్యేలా వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, పాకలపాటి త్యాగ భీమేశ్వరరావు, చిలుకూరి సుబ్రహ్మణ్యం, బొంతు వెంకట సత్యన్నారాయణ, అబ్బూరి శ్రీను, రాజబోయిన రామారావు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నిట్టా మురళీ, భీమడోలు సురేష్, మాండ్రు అప్పులు, ప్రత్తిపాటి వెంకట్రావు తదితరులున్నారు.

జోరుగా వైఎస్సార్ సీపీ నేతల ప్రచారం



జంగారెడ్డిగూడెం: చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, నేతల ప్రచారం



కామవరపుకోట: జాగుడిగూడెంలో నాయకుల ఎన్నికల ప్రచారం



చింతలపూడి: శివపురంలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ నీరజా సుధాకర్

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని 19, 20 వార్డుల్లో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు అచ్యుతరామయ్య ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టాలన్నారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, ముప్పిడి వీరాంజనేయులు, చింత అనిల్ కుమార్ గౌడ్, గెద్దాడ శ్రీనివాసరావు, నేతలు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకే ఓటేయండి

కామవరపుకోట: ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్ సీపీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి అన్నారు. కామవరపుకోట, గొల్లగూడెం, జాగుడిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మిడత రమేష్ బాబు, మేడవరపు అశోక్ శ్రీనివాస్, అనూష భాగ్యరాజ్, మేడూరు రంగబాబు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపు అనివార్యం

చింతలపూడి: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్ సీపీ గెలుపు అనివార్యమని జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్ అన్నారు. శివపురం గ్రామంలో గురువారంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పంట పొలాల్లో ఉపాధి పనులు చేసుకుంటున్న మహిళల వద్దకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.